ప్రజాశక్తి

శనివారం 6 మే 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

మృత్యుకుహారాలు...



- అస్తవ్యస్తంగా డ్రైన్లు
- అధ్వానంగా మ్యాన్‌హోల్స్
- వర్షం వస్తే తటాకాలుగా రహదారులు
- నిలిచిపోయిన స్ట్రామ్ వాటర్ డ్రైనేజి పథకం పనులు
- రూ.290 కోట్ల నిధులు పక్కదారి



గురునానక్ కాలనీలోని డ్రైనేజీలో బాలుడి ఆచూకీ కోసం వెతుకుతున్న సిబ్బంది

ప్రజాశక్తి-విజయవాడ: నగర పాలక సంస్థ పరిధిలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. పర్యవేక్షణ, నిర్వహణ లోపాలతో డ్రైనేజీలు మృత్యుకుహరాలుగా తయారయ్యాయి. హైదరాబాద్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఓ బాలిక మ్యాన్‌హోల్‌లో పడి మృత్యువాత పడిన ఘటన మరవకముందే విజయవాడలో చోటుచేసుకున్న ఘటన అందరినీ కలచివేసోతంది. నగరంలోని గురునానక్ కాలనీ ఎన్‌ఎసి కళ్యాణమండపం రోడ్డులోని డ్రైనేజిలో పడి ఆరేళ్ల అభిరామ్ అనే బాలుడు మరణించడం నగరంలో తీవ్ర సంచలనం సృష్టించింది. దాదాపు ఐదు గంటల అనంతరం అభిరామ్ మృతదేహాన్ని బయటకు తీసిన యంత్రాంగం...తల్లిదండ్రులకు కూడా చూపకుండా మార్చురీకి తరలించడాన్ని రాజకీయపక్షాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి. ఈఘటన బాధిత కుటుంబానికి తీవ్ర శోకాన్ని మిగిల్చింది. ఇదే రీతిలో విధుల నిర్వహణలో భాగంగా మ్యాన్‌హోల్స్, డ్రైనేజిల్లోకి దిగిన పలువురు పారిశుధ్య కార్మికులు దుర్మరణం పాలైన ఘటనలు కూడా నగరంలో ఉన్నాయి. ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్న సమయంలో హడావుడి చేసే ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారులు (మిగతా 6లో)

డ్రైనేజీలో పడి బాలుడు మృతి

... వార్తలు మెయిన్, టబ్లాయిడ్ 6వ పేజీల్లో

కుటుంబ సభ్యులతో కలిసి

సిపిఎం నేతల ఆందోళన

రూ.5 లక్షల నష్టపరిహారానికి హామీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని గురునానక్‌నగర్లో ప్రమాదవశాత్తూ ఆరేళ్ల బాలుడు ఆడుకుంటూ డ్రైనేజీలో పడి మరణించాడు. శుక్రవారం ఉదయం నాక్ కళ్యాణమండపం వద్ద డ్రైనేజీలో గల్లంతైన ఆరేళ్ల బాలుడు అభిరామ్ సాయంత్రం 5 గంటల సమయంలో శవమై తేలాడు.. బాలుడి తండ్రి వీరబాబు, తల్లి నూకరత్నం రోజువారి కూలీ పనులు చేసుకుని జీవనం గడుపుతుంటారు. బాలుడి మతదేహాన్ని పోస్టుమార్టం (మిగతా 6లో)



ప్రభుత్వాసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు, బాధితులు

నేడు 'పది' ఫలితాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పదో తరగతి పరీక్షా ఫలితాలు శనివారం ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బోత్సా సత్యనారాయణ నగరంలోని వివంత హోటల్‌లో విడుదల చేయనున్నారు. ఫలితాలకు సంబంధించి పలు విధాలుగా సోషల్ మీడియాలో పలు తేదీలను ప్రకటించండంతో విద్యార్థులు కొంత కలవరపడ్డారు. అయితే పాఠశాల విద్యాశాఖ ఫలితాలను శనివారం ఉదయం 11 గంటలకు విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుండి 18వ తేదీ వరకు జరిగాయి. పరీక్షలకు సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లాలో 30,134 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 15,530 మంది బాలురు, 14604 మంది బాలికలు ఉన్నారు. పరీక్షలకు హాజరైన మొత్తం విద్యార్థులలో రెగ్యులర్ విద్యార్థులు 27,329 మంది ఉండగా, 2805 మంది విద్యార్థులు ప్రయివేటు విద్యార్థులు ఉన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి కొత్త జిల్లాలు ప్రారంభం కావడంతో ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి నగరంలోని బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాలలో స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలు కొత్త జిల్లాల్లో కూడా ఏర్పాటు చేసి వాల్యుయేషన్‌ను త్వరగా పూర్తి చేసిన కారణంగానే ఫలితాలు కూడా ముందుగానే ఇస్తున్నామని విద్యాశాఖాధికారులు తెలిపారు.

జూలై నాటికి వైద్య కళాశాల నిర్మాణం పూర్తి

కృష్ణా కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జూలై చివరి నాటికి అన్ని సదుపాయాలతో మచిలీపట్నం వైద్య కళాశాలను పూర్తి చేసి ఆగస్టులో అడ్మిషన్లు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం తన చాంబర్ లో ఆయన రాష్ట్ర ప్రభుత్వం రూ.550 కోట్లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మచిలీపట్నం వైద్యకళాశాల భవన నిర్మాణాల పురోగతిపై అధికారుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల చివరి నాటికి లెక్చర్ గ్యాలరీ బ్లాక్, తరగతి గదులు, ప్రయోగశాల బ్లాక్, డిపార్ట్మెంటల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, అకడమిక్ అండ్ ఎగ్జామినేషన్ బ్లాక్, బాలబాలికల వసతి గృహాల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. పర్నీచర్, అంతర్గత అప్రోచ్ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. నీటి వసతిపై ఆయన ఆరా తీయగా పైప్ లైన్ నిర్మాణం కోసం అంచనాలను రూపొందించి మున్సిపల్ కమిషనర్‌కు పంపించినట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. వైద్య కళాశాలలో ఇతర మౌలిక సదుపాయాల కోసం 15 ఎకరాలు అదనంగా భూసేకరణ చేపట్టాల్సివుందన్నారు. అందుకు నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయనకు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఆగస్టు నెలలో 150 మంది విద్యార్థులకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు కల్పించడానికి సిద్ధపరచడంతో పాటు విద్యార్థులు రెండో సంవత్సరంలో ప్రవేశించే నాటికి జూన్ 2024 కల్లా వైద్య కళాశాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం వైద్యకళాశాల ఇఇ డి.రవీంద్రబాబు, విజయవాడ ఎపిఎం ఎంఎస్ఐడీ ఈఈ లింగంనాయుడు, మచిలీపట్నం వైద్యకళాశాల మెగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట జగదీష్ పాల్గొన్నారు.

నిరుపేద ఆడపిల్లలను ఆదుకోవటమే లక్ష్యం


వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పంపిణీలో కలెక్టర్లు ఢిల్లీరావు, రాజాబాబు

ప్రజాశక్తి-విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా)

బాల్య వివాహాలను నివారించి చదువులను ప్రోత్సహించేందుకు పేద వర్గాలకు చెందిన ఆడపిల్లల తల్లిదండ్రులు, వారి పిల్లలను చదివించి గౌరవ ప్రదంగా వివాహాలను జరిపించుకునేలా ప్రభుత్వం వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలను అమలు చేస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజబాబు వెల్లడించారు. జనవరి నుండి మార్చి 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన వధూవరులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా పథకాల ద్వారా శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయం నుండి బటన్ నొక్కి ఆర్థిక సహాయాన్ని ఖాతాలలో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు, మచిలీపట్నంలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ పి.రాజబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులతో కలిసి వీక్షించిన వీక్షించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 383 మంది వధువరులకు రూ.3,13,90,000 వేల ఆర్థిక సహాయపు చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో 383 మంది వధూవరులకు 3 కోట్ల 13 లక్షల 90 వేల రూపాయల ఆర్థిక సహాయపు చెక్‌ను ముఖ్యమంత్రి నేడు వారి ఖాతాలలో జమ చేశారన్నారు. ఇందులో వెనుకబడిన వర్గాలకు చెందిన వారు 169, మైనార్టీ వర్గానికి చెందిన వారు 53, ఎస్సీ షెడ్యూల్ కులాలకు చెందిన వారు 130, ఎస్టీ షెడ్యూల్ కులాలకు చెందిన వారు 24, విభిన్న ప్రతిభావంతులు 7 జంటలు ఉన్నాయన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు యండి రుహుల్లా, నగర పాలక సంస్థ డిప్యూటి మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్‌లు బండి పుణ్యశీల, యం. శివరామకృష్ణ, పెదపాటి అమ్మాజి, టి. శ్రీకాంత్, కె.గీతాంజలిదేవి, డ్వామా పిడి జె.సునీత, డిఆర్‌డిఎ పిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కృష్ణాజిల్లాలో రూ.3.17 కోట్లు పంపిణీ

వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమాలు నిరుపేదలకు ఆర్థిక భరోసానిచ్చే కార్యక్రమాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వైయస్ఆర్ కళ్యాణమస్తు, వైయస్ఆర్ షాదీ తోఫా పథకాల కింద అర్హులైన జంటలకు బటన్ నొక్కి ఆర్థికసాయం అందించగా, ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వీసీ ద్వారా పాల్గొని కష్ణా జిల్లాలో 423 జంటలకు రూ.3.17 కోట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లి ఖర్చులు తల్లిదండ్రులకు భారం కాకూడదని, వారికి ఆర్థికసాయం అందించేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వైయస్ఆర్ కళ్యాణమస్తు, వైయస్ఆర్ షాదీ తోఫా పథకాల కింద పెళ్లికూతురు తల్లుల ఖాతాల్లో ఆర్థికసాయం జమ చేయడం జరుగుతున్నదన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందుటకు పదవ తరగతి పాస్ అవ్వాలని కనీస అర్హతగా నిర్ణయించడం చదువును ప్రోత్సహించే పథకంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్ పర్సన్ బివి కేడీ నాగలక్ష్మీభవానీ, మార్కెట్ యార్డు చైర్మన్ అచ్చాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డిఆర్ డిఎ పీడీ పీఎస్ఆర్ .ప్రసాద్, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి షంషున్నీసా పాల్గొన్నారు.





ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల్లో వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా చెక్కులను పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, రాజాబాబు

పంటలకు నష్టపరిహారం చెల్లించాలని నిరసన


ప్రజాశక్తి-జగ్గయ్యపేట : విజయవాడ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆధ్వర్యంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శావల దేవదత్తు ల ఆధ్వర్యంలో తెదేపా నేతల బందం శుక్రవారం జిల్లా కలెక్టర్ కు తడిసిన ధాన్యం, మొక్కజొన్న, మిర్చి, మామిడిపండు రైతులను ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు. అకాల వర్షాలకు వరి, మొక్కజొన్న, మిర్చి, మామిడి పంటలు కోతల సమయంలో గాలి, వానలతో నేల వాలిపోయాయని, మొక్కజొన్నలు తడిసి రంగులు మారి, కొంత మొలకలు ఎత్తినవి, వీటిని ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు లేకుండా మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని తెదేపా నేతలు కలెక్టర్ ఢిల్లీ రావు కి వినతిపత్రం అందజేశారు. కొత్త నాగేంద్ర కుమార్, యేదుపాటి రామయ్య, పేరం సైదేశ్వర రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రెడ్డిగూడెం తహశీల్దారు కార్యాలయం ఎదుట టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అనంతరం తహసీల్దార్ యం పాల్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు విజయబాబు పాల్గొన్నారు


జగ్గయ్యపేట..


రెడ్డిగూడెం...

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మతి చెందిన సంఘటన పట్టణ సమీపంలోని పద్మావతి నగర్ లో గురువారం రాత్రి జరిగింది. సేకరించిన సమాచారం మేరకు తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులు వరి కోత మిషన్ తీసుకువచ్చి పనులు చేసుకుంటూ పద్మావతి నగర్ సమీపంలోని రైల్వే ట్రాక్ పైకి ఎక్కి ఫోన్ మాట్లాడుకుంటుండగా సడన్ గా రైలు వచ్చింది. ఈ సమయంలో ముగ్గురు వ్యక్తులు తప్పుకొనగా మురుగన్ (35) ను రైలు ఢీకొనంది. దీంతో అక్కడికక్కడే మతి చెందాడు. విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట ఎస్సై రామారావు సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలం వద్దకు వచ్చి మద్దేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వృద్ధురాలు

న్యాయం చేయాలని వృద్ధురాలి మొర

ప్రజాశక్తి -నందిగామ : భర్త ,కొడుకు ఇద్దరూ చనిపోయారు.. కోడలు పట్టించుకోవడం లేదు.. ఆలనా పాలనా లేదు.. పూట గడవడం కష్టంగా మారింది. ఆకలేస్తున్న అన్నం పెట్టే వారు లేరు. నాకున్న ఆస్తి మొత్తం కోడలు అక్రమంగా అక్రమంగా రాయించుకొని రోడ్డున పడేసిందని, న్యాయం చేయాలని కోరుతూ నందిగామ మండలం మునగచర్ల గ్రామానికి చెందిన గంటా కాంతమ్మ అనే వృద్ధురాలు శనివారం నందిగామ తాసిల్దారు ఎస్ నరసింహారావుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసింది. పసుపు కుంకుమ కింద వచ్చిన తన పొలాన్ని తండ్రి, కొడుకు చనిపోవడంతో కోడలు అక్రమంగా రాసుకుందని, తిండి కూడా పెట్టడంలేదని, తనకు న్యాయం చేయాలని వృద్ధురాలు తహసీల్దార్‌ను కోరింది. ఈసందర్భంగా తాసిల్దార్ నరసింహారావు మాట్లాడుతూ నందిగామ ఆర్డీవో సిటిజన్ కోర్టులో ఫిర్యాదు చేసుకోవాలని, న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్రీ వెంకటేశ్వరరావు పలువురు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దత్తత దేవాలయం శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం రాత్రి స్వామి వారి కళ్యాణ మహో త్సవం కన్నుల పండువగా సాగింది. ఆలయ అధికారులు సీతమా చార్యులు, బాలకష్ణ చార్యులు, పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు. అమ్మవారి దేవస్థానం కార్యని ర్వహణాధికారి రమేష్ నాయుడు స్వామి వారికి పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. చైర్మన్ చెన్న కేశవ రావు ధర్మకర్తలు కళ్యాణ మండపం నందు కూర్చుని సంప్రదాయ బద్ధంగా కార్యక్రమాన్ని జరిపించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాల సందర్శన

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలో శుక్రవారం ూ పెనుగొలను, దుందిరాలపాడు గ్రామాలకు చెందిన సచివాలయాలను స్థానిక ఎంపీడీవో వై పి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న బయోమెట్రిక్, ఈ సేవ కార్యక్రమాలు, సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, ఆయుష్మాన్ భారత్ సర్వే తదితర కార్యక్రమాలను పరిశీలించి సూచనలు చేశారు. ప్రజలకు జరుగుతున్న సేవలు ఎటువంటి అసౌకర్యాలు ఉండకూడదని వివరించారు. కార్యక్రమంలో ఆయా సచివాలయాల మహిళా పోలీసులు, సంక్షేమ సహాయకులు, వైన్ వాలంటరీలు పాల్గొన్నారు

పేద విద్యార్థుల భవితకు ప్రభుత్వం బాసట

ప్రజాశక్తి-వత్సవాయి/జగ్గయ్యపేట : జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేసి వారికి భరోసా కల్పిస్తుందని యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. వత్సవాయి గ్రామానికి చెందిన నుర్ భాషా జాన్ సైదులుకుమార్తె సానియాకు జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద కజకిస్తాన్ దేశం నందు ఎంబీబీఎస్ సీటు రాగా, దీనికి సంబంధించి ప్రభుత్వం ద్వారా 30 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగహంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి



మండల పార్టీ అధ్యక్షులు గాదెల రామారావు, తిరుపతమ్మ తల్లి దేవస్థానం బోర్డు డైరెక్టర్ మురుమూరి రమాకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : భారత వాతావరణశాఖ అమరావతి వారి సూచన మేరకు రానున్న మూడు రోజులపాటు పిడుగులు, ఉరుములతో కూడిన ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు ఎన్.టీ.ఆర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో నమోదు అయ్యే అవకాశం ఉందని గరికపాడు డాక్టర్ కే ఎల్ రావు కషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. పి. వెంకటసుబ్బయ్య, వాతావరణ శాస్త్రవేత్త ఎం. రాజ నరసింహ తెలియజేశారు. శుక్రవారం గరికపాడు సమీపంలోని పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా డాక్టర్ పి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ వాణిజ్య పంటలు అయిన మిర్చి, మరియు దాన్యం పంటలు అయిన వరి, మొక్కజొన్న, జొన్న పంటలు ప్రస్తుతం కళ్లాల్లో ఉన్నవి కాబట్టి వర్షానికి తడవకుండా టార్పలిన్ పట్టాలు కప్పుకోవాలని రైతులకు సూచించారు. అలాగే వివిధ ఉద్యాన పంటలు అయిన మామిడి, వంగ తోటలలో పురుగుమందుల పిచికారిలు, చేసుకోవటం నీటి తడి అందించడం ఎరువులు వేసుకోవడం లాంటివి వర్షం వెలిసిన తరువాత చేసుకోవాలని, రైతులు సమయానుకూలంగా వాతావరణ సూచనలను తెలుసుకొనుటకు స్మార్ట్ ఫోన్లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఉచితంగా మేమూ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.

బుద్ధస్థూపం సందర్శన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: బుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని మున్సిపల్ చైర్ పర్సన్ శుక్రవారం పట్టణంలో గల బుద్ధ స్థూపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్రమైన రోజు ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని, సకల సౌకర్యాలు ఉన్నా 29వ ఏటనే కుటుంబాన్ని వదిలి ప్రజల కష్టాలకు కారణాలు కనుగొని వాటిని నివారించే సత్యాన్వేషణ కోసం సన్యాసం స్వీకరించి కఠోర తపస్సు చేసిన మహోన్నత వ్యక్తి గౌతమ బుద్ధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వర రావు, బుద్ద సంఘం సభ్యులు అబ్బాస్ అలి, నాగ భూషణం, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కేలండర్ విడుదల చేయాలని నిరసన

ప్రజాశక్తి -నందిగామ : మెగా జాబు కేలండర్ జగన్నాటకమేనని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. నందిగామ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యువత భవిష్యత్తును నాశనం చేశారంటూ తెలుగు యువత, తెదేపా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిరసన తెలియజేశారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ జాబ్ లెస్ క్యాలెండర్‌తో యువత భవిష్యత్తు పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయిందన్నారు.మెగా డిఎస్సీ విడుదల చేసి సంవత్సరాలైందన్నారు. టిడిపి నాయకులు వీరంకి వీరస్వామి, కోగంటి బాబు, ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, యడ్రపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామాలయ ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామంలో చింతల తోపు నందు శ్రీ కోదండ రామాలయ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబు కి స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీతారాముల వారి గుడి, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సోదరుడు శ్రీరాం చిన్నబాబు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీ అమ్మవారి పేరంటాలు తిరనాళ్లు ప్రారంభం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ అమ్మవారి పేరంటాల తిరనాళ్లు శుక్రవారం ఉదయం ప్రారంభమైయ్యాయి. శ్రీ లక్ష్మీ అమ్మవారి పేరంటాలు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వాసిరెడ్డి భూపాల్ , ఉత్సవ కమిటీ తిరణాల చైర్మన్ పారుపల్లి హరిబాబు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ అమ్మవారి తిరునాళ్లు ఐదు రోజులపాటు జరుగుతాయని చెప్పారు. ఈ తిరునాళ్ల సందర్భంగా లక్ష్మి అమ్మవారి తిరునాళ్లు కళ్యాణం, ఎడ్ల బండి ప్రదర్శన, పొట్టేలు ప్రదర్శన పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని యాత్రికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని తిరునాళ్ల జయప్రదం చేయాలని కోరారు .ఈ తిరుణాల ప్రారంభోత్సవానికి నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ఎమ్మెల్సీ మొండితో కరుణ్ కుమారు హాజరవుతారని చెప్పారు.తిరునాళ్ల కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని కోరారు

వర్షంతో దెబ్బతిన్న పంటలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలంలో శుక్రవారం మధ్యాహ్నాం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడటంతో పత్తి, మిర్చి, మొక్కజొన్న, పసుపు పంటలు తడిసిపోయి దెబ్బతిన్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు వల్ల కల్లాలపై ఉన్న మిర్చి తడిసి రంగు మారి రైతులకు అపార నష్టం కలిగిస్తుంది. అదేవిధంగా పసుపు పంట కల్లాలపై తడిసి నీరుగారిపోవడంతో పసుపు రైతులు ఆందోళన గురవుతున్నారు. అదే విధంగా ధాన్యం రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సంపద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : మండల కేంద్రం లోని సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం సెర్ఫ్ ఐబిడిపిఎం లావణ్య కుమారి సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద కేంద్రం రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నారని సెర్ఫ్ అధికారుల ఆదేశాల మేరకు ఐబీడీపీఎం అధికారులు గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసే కార్యక్రమాన్ని ఇంటి నుండే నిర్వహించడం మంచి పరిణామం అని ఆమె అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న గ్రామంలో చెత్త సంపద కేంద్రం ఎస్ డబ్ల్యూ పిసి) నిర్వహణ చాలా బాగుందని ఆమె అభినందించారు. సర్పంచ్ గా పద్మ కుమారి ఎన్నికైన రెండు సంవత్సరాల కాలంలోనే చెత్త సంపద కేంద్రాన్ని ఒక పార్కు లాగా చేయటం కేంద్రంలో వివిధ రకాల కూరగాయలు ఆకుకూరలు పండించటం అభినందనీయమని సర్పంచిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెర్ఫ్ ఎగ్జిక్యూటివ్ సత్యభామ, ఏపిఎం రాజారావు ఏ పీ ఓ తిరుపతయ్య



పంచాయతీ కార్యదర్శి శ్యాం కుమార్ గ్రామాభివద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్ మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

- కృష్ణా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పరిశ్రమలు పెద్ద ఎత్తున నెలకొల్పేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11 వేల కోట్ల రూపాయల వ్యయంతో బందరు ఓడరేవు, 500 కోట్ల రూపాయల వ్యయంతో చేపల రేవు రాబోతున్నా యన్నారు. విశాఖ చెన్నై పారిశ్రామిక నడవ (వీసీఐసీ) కూడా రాబోతోందని వివరించారు. వీటికి అనుబంధంగా ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సూక్ష్మ చిన్న మధ్య భారీ తరహా పరిశ్రమలు పెద్ద ఎత్తున నెలకొల్పేందుకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు విరివిగా నెలకొల్పేందుకు వీలుగా అనుకూల వాతావరణాన్ని జిల్లాలో కల్పించా లన్నారు. పరిశ్రమలు నెలకొల్పే వారికి త్వరిత గతిన ఆమోదాలు అనుమతులు మంజూరు చేయాలన్నారు. ముఖ్యంగా స్థలాల కేటాయింపు, విద్యుత్తు, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు అందించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పేందుకు 3677 దరఖాస్తులు అందగా, అందులో 3558 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని, 113 దరఖాస్తులు వివిధ కారణాల వలన తిరస్కరించడం జరిగిందని ఆరు పెండింగ్లో ఉన్నా యన్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పరిధిలో ఐదు దరఖాస్తులు, కర్మాగారాల శాఖ పరిధిలో ఒక దరఖాస్తు ఇంకా పెండింగ్లో ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టా లన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ కార్యక్రమం కింద 220 దరఖాస్తులు రాగా 104 లక్ష్యానికి గాను 106 యూనిట్లు మంజూరు చేశామని, అందులో 74 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలినవి త్వరగా పూర్తి చేయాలన్నారు. పెట్టుబడి, వడ్డీ, విద్యుత్తు, స్టాంపు డ్యూటీ రాయితీల కోసం 25 క్లెయిములకు 2,03,10,198 రూపాయలు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జి వరలక్ష్మి జిల్లా పరిశ్రమల అధికారి ఆర్ వెంకట్రావు, డిడి విజయ్ కుమార్, ఏ పి ఐఐ సి జోనల్ మేనేజర్ కె ఎస్ సీతారాం, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీమన్నారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, విద్యుత్ శాఖ ఇ ఇ భాస్కర్, వాణిజ్య పనుల శాఖ సహాయ కమిషనర్ వి వెంకటేశ్వరరావు, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పర్యావరణ సహాయం ఇంజనీర్ జ్యోత్స్న తదితర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు



పచ్చి మిర్చిని నదిలో పారబోసి రైతుల నిరసన

ప్రజాశక్తి-మోపిదేవి : ఇటీవల కురిసిన అకాల వర్షాలు బజ్జి మిర్చి రైతులను నిలువునా ముంచాయి. బజ్జి మిర్చి ధరలు పడిపోయి, కొనుగోలు చేసేవారు లేక రైతులు నిండా మునిగారు. కృష్ణాజిల్లా మోపిదేవి మండలం కోసూరువారిపాలెంలో రైతుల ఆవేదన వ్యక్తం చేస్తూ బజ్జి మిర్చిలను కృష్ణానదిలో పారబోసి నిరసన తెలిపారు. ఎకరాకు లక్షన్నరతో సాగు చేస్తే ధర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బస్తా బజ్జి మిర్చికి రూ.330 అవుతుంటే మార్కెట్లో రూ.200 ఇస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం, వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బజ్జి మిర్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్చి రైతులు శీలం శ్రీరాములు, యక్కటి హను మాన్ ప్రసాద్, యక్కటి వెంకటేశ్వరరావు, సనక గౌరీ శంకర్, రావి రత్నగిరి, రామాంజనేయులు ,నగేష్, సుబ్బయ్య, సుబ్బారావు ఉన్నారు.



రైతులకు కొత మిషన్ అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామానికి చెందిన జై హనుమాన్ సిహెచ్సి గ్రూపునకు వైఎస్సార్ యంత్ర సేవ పథకం కింద కోత మిషన్ ఎమ్మెల్యే వంశీ చేతుల మీదుగా శుక్రవారం గన్నవరంలో అంద జేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వైఎస్సార్ యంత్ర సేవలో భాగంగా ప్రతి గ్రూపులోని రైతులకు ట్రాక్టర్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇవే కాకుండా క్లస్టర్ కింద ముస్తాబాద్ గ్రూపుకు యంత్రం ఇచ్చామన్నారు. వైఎస్సార్ యంత్ర సేవకు సంబంధించి మిషనరీ ధరలో ముందుగా 10 శాతం రైతు, 40 గవర్న మెంటు సబ్సిడి, 50 శాతం బ్యాంకు వారు సబ్సిడీ ఇస్తారన్నారు. గ్రూపు ఏర్పడటానికి 4 నుండి 5 సభ్యులు ఉండాలని అన్నారు. వైఎస్సార్ యంత్ర సేవ పథకం కింద తీసుకున్నా యంత్రాలను ఆమోద యోగ్యమైన ధరలకు రైతులకు అద్దెకు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్సి తేజస్వి, ముస్తాబాద్ ఎసిఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ చౌదరి, జై హనుమాన్ గ్రూపు సభ్యులు, సత్యనారాయణపురం కెడిసిసి బ్యాంక్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సుకు సహకార సంఘాలు కృషి

ప్రజాశక్తి-గన్నవరం : రైతాంగ శ్రేయస్సుకు సహకార సంఘాలు అనేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కెడిసిసి ఉంగుటూరు బ్రాంచి మేనేజర్ ఎం. సాంబశివరావు అన్నారు. ఉంగుటూరు మండలం ఆముదాలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గా గుత్తా పూర్ణచంద్రరావు, సభ్యులుగా డొక్కు 'సాంబ శివరావు. తిరివీధులు దుర్గాప్రసాద్ కొత్తగా నియమితుల య్యారు. ఆముదాలపల్లి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం స్థానిక పిఎసిఎస్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కెడిసిసి ఉంగుటూరు బ్రాంచి మేనేజర్ ఎం. సాంబ శివరావు మాట్లాడుతూ సహకార సంఘాలు రైతాంగ సంక్షేమం కోసం వివిధ పథకాల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత రైతుల కుటుంబాల్లో పిల్లలు విదేశీ విద్యకు, వ్యాపారానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు, గృహ, వాహన రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. నూతన ఛైర్మన్, సభ్యులకు మాజీ ఛైర్మన్ దాసరి జయప్రసాదరావు, పెద్దలు పాతూరి బాబాజీ, డొక్కు వెంకటస్వామి, నానిబాబు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని పలువురు పూల మాలలు, దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్క రించారు. ఈకార్యక్రమంలో ఆముదాలపల్లి సొసైటీ నూతన ఛైర్మన్ గుత్తా హర్షచంద్రరావు, సంఘ కార్య దర్శి సిహెచ్ వి.ఎస్.పి.ప్రసాద్, ఉంగుటూరు సహకార సంఘం అధ్యక్షులు పంట లక్ష్మణరావు, వెల్దిపాడు సహకార సంఘం అధ్యక్షులు సిహెచ్. శివయ్య, ఎలుకపాడు సొసైటీ అధ్యక్షులు పోలిమెట్ల శ్రీధర్, సంఘ సభ్యులు, రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



సిఎం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సందర్శన

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్ డిసి) ఎండి అండ్ సీఈఓ డా. వినోద్ కుమార్ శుక్రవారం కానూరులోని వి.ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎపిఎస్ఎస్ డిసి కళాశాలలో ఏర్పాటు చేసిన సిఎం స్కిల్ ఎక్సెల్ సెంటర్, సీమెన్స్, దసాల్ట్ లాబ్స్ పరిశీలించారన్నారు. గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న ట్రైనింగ్, ప్లేస్మెంట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. వీటికి సంబంధించి కళాశాల ప్రిన్సిపల్, విభాగాధి పతులకు పలు సూచనలు చేసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా ఏ.వి. రత్న ప్రసాద్, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు సిజిఎం రవి గుజ్జుల, ఏజిఎం జితేంద్ర, కళాశాల విభాగాధిపతులు, సిబ్బంది, ఎపిఎస్ఎస్ డిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రీసెర్చి డిగ్రీలు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకులకు వివిధ ప్రతిష్టాత్మక రాష్ట్ర, రాష్ట్రేతర విశ్వవిద్యాలయాల నుండి వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఐదుగురు రీసెర్చ్ డిగ్రీలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ కె.సి.హెచ్. కిషోర్ కుమార్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సీనియర్ గ్రేడ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సి.హెచ్. రాంబాబులకు, జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ నుండి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. రాగవంశీ అన్నామలై విశ్వవిద్యాలయం చిదంబరం నుండి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.ఎస్.ఎస్. శ్రీధర్ అన్నా విశ్వవిద్యాలయం, చెన్నై నుండి, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.ఎస్. లీలావతి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి ఉన్నతమైన రీసెర్చ్ డిగ్రీలను పొంది కళాశాల ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి రవీంద్రబాబు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఏ జవహర్ బాబు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ వై రామకృష్ణ, సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ టి బాబురావు, ఐటీ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ కవిత, ఎంబీఏ విభాగాధిపతి సిహెచ్ నిర్మల్ చంద్, వివిధ విభాగాధిపతులు పాల్గొని వారి కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.



రీసెర్చ్ డిగ్రీలు చూపిస్తున్న దృశ్యం

పిల్లలను టివిలకు దూరంగా ఉంచాలి

ప్రజాశక్తి-గన్నవరం : పిల్లలు టీవీలకు మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా రక్షించడం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉన్నదని తరగతి పుస్తకాలే కాక కథల పుస్తకాలు చదవడానికి కూడా ప్రోత్సహించాలని గొల్లనపల్లి సర్పంచ్ గణపరపు శాంతి పేర్కొన్నారు. గొల్లనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'చదవటం మాకిష్టం' కార్యక్రమం స్వచ్ఛంద సేవా సంస్థ 'పుణ్య చారిటీస్' సహకారంతో నిర్వహించారు. కథలు,జీవిత చరిత్రలు,వైజ్ఞానిక విశేషాలతో కూడిన 20వేల రూపాయల విలువ గల పుస్తకాలను పాఠశాల విద్యార్థులకు నిర్వాహకులు జాస్తి విజయ భూషణ్ కుమార్ అందజేశారు. చందమామ కథల సంచయాన్ని డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ మాజీ ఛైర్మన్ కోటగిరి వరప్రసాద్ జీవితంలో ఎదగడానికి పుస్తకాలు చదవడం ఒక్కటే మార్గమనీ, చదవడాన్ని ఆస్వాదించడంతో పాటు అలవాటుగా మార్చుకోవాలనీ, అందుకు సహకరిస్తున్న దాతలను అభినందించారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ బొడ్డు ప్రసాద్, రొటేరియన్స్ నర్రా సీతారామారావు, వెటర్నరీ ప్రొఫెసర్ డాక్టర్ కిషోర్,చిమటా రామారావు,టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ జి.వి.రవిబాబు,రెడ్ క్రాస్ గన్నవరం యూనిట్ అధ్యక్షురాలు చిన్నిమాధవి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి జాతర మహోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని ఉత్తర చిరువోలులంక గ్రామంలో కొలువుతీరిన శ్రీ శ్రీ శ్రీ గురవమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం పండగ వాతావరణంలో జరిగింది. ఆలయ కమిటీ ఛైర్మన్ నడకుదిటి గోవిందరావు ఆధ్వర్యంలో పంచాయతీ సర్పంచ్ చింతా శ్రీనివాసరావు పర్యవేక్షణలో వార్షిక జాతర మహోత్సవంలో భాగంగా శు క్రవారం ఉదయం అమ్మవారికి కుంభం పోశారు. అనంతరం పోతురాజు తండ్రిని కృష్ణా నదిలో స్నానమాచరింప చేశారు. ఎడ్ల బండిపై శ్రీ గురవమ్మ అమ్మవారు గ్రామోత్సవం నిర్వహించగా, మహిళా భక్తులు నీళ్ళ వారబోసి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు భక్తి పారవశ్యంతో తాళ్ళు, కత్తులతో సాములు చేశారు. వార్షిక జాతరను పురస్కరించుకుని మోపిదేవి యస్.ఐ సిహెచ్ పద్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ నిర్వాహకులు యస్.ఐ ని సన్మానించారు.

కొండలమ్మ దేవస్థానంలో చండీహోమం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరంలో గ్రామంలో గల శ్రీ కొండలమ్మ అమ్మ వారి దేవస్థానం వద్ద వైశాఖ మాస పౌర్ణమి సందర్భంగా చండీ హోమం నిర్వహించినట్లు ఛైర్మన్ శేషం గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

సబ్సిడీపై విత్తనాలకు తీర్మానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సార్వా పంటకు సబ్సిడీపై విత్తనాలు రైతులకు అందజేయాలని గ్రామ వ్యవసాయ సలహా మండలి సమా వేశంలో తీర్మానించారు. మండలంలోని వడ్లమన్నాడు రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సార్వ పంటకు కావలసిన ఎరువులు పురుగుమందులను ఆర్బికె కేంద్రాల ద్వారా అందజేయాలని, అలాగే గ్రామాల్లో మురికి కాలువలో చూడు నాచు తొలగించాలని, వడ్లమన్నాడు మురికి కాలువలు సున్నా నుండి నాలుగో నెంబర్ వరకు తవ్వకాలు చేపట్టాలని, రైతులకు ఆయిల్ ఇంజన్లు పరికరాలు అందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెన్నేరు ప్రభాకర్ రావు, వీఏ ఏ స్వామి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ తోఫా ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పేర్కొన్నారు. శుక్రవారం పొంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేషగిరిరావు ఎంపీపీ సరోజినీ ఆధ్వర్యంలో షాదీ తోఫా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ పథకం పొందిన దంపతుల చేత ఎమ్మెల్యే వంశీ కేక్ కట్ చేయించారు. ఉంగుటూరు మండలంలో 16 మందికి 11.20 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఎండిఓ తెలిపారు.



ఉచిత వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి- తిరువూరు : ఆధునిక కాలంలో భావవ్యక్తీకరణ నైపుణ్యాలకు అత్యంత ప్రాధాన్యత లభి స్తుందని, కాబట్టి ప్రతి విద్యార్థి మాత భాషతో పాటు, ఆంగ్ల భాషపై కూడా పట్టు సాధిస్తేనే ఉద్యోగ, ఉపాధి అవకా శాలు సులభంగా పొందవచ్చని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ అన్నారు. జనవిజ్ఞానవేదిక (జెవివి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేస వి శిక్షణా శిబిరాన్ని ఆయన శుక్రవారం తిరువూరు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ శిక్షణ శిబిరా న్ని సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు. అనంతరం జెవివి నాయ కులు కె. పాపారావు చేసిన ఇంద్రజాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈకా ర్యక్రమంలో జెవివి నాయకులు ఎం. రాంప్రదీప్, డి.సుదర్శన్, ఎం.నాగేంద్ర ప్రసాద్, బి.వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ ఐ మండల కార్యదర్శి ఎ.గణేష్ తదిత రులు పాల్గొన్నారు.

నెమలి వేణుగోపాలునికి మాసకళ్యాణం



ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలో వేంచేసిన నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి మాస కళ్యాణ్ శుక్రవారం ఘనంగా జరిగినట్లు ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ తెలిపారు. 11 మంది దంపతులు పీటలపై కూర్చొని కన్యాదానం చేశారు. ఆలయ చైర్మన్ కావూరి శశిరేఖ, దేవాదాయ మరియు ధర్మాదాయ ధర్మకర్తల మండలి సభ్యులు నూక లక్ష్మణరావు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకుడికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ బి రమేష్ రెడ్డికి పీహెచ్డీ ప్రదానమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు శుక్రవారం తెలిపారు. జేఎన్టీయూ హైదరాబాద్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో దిఎఫెక్ట్ ఆఫ్ ఎక్సపోనేషనల్,కొసైన్ హైపర్,బోలిక్ అండ్ పాలినామినాల్, విండో పారామీటర్స్, ఆన్ ది ఎస్ ఎన్ ఆర్ ఇంప్రూవ్మెంట్ ఆఫ్ ఎం ఎస్ టి రాడార్ సిగ్నల్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈ పిహెచ్డిని ప్రధానం చేశారన్నారు. ఈ పరిశోధన సుబ్బరామిరెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ పి చంద్రశేఖర్ రెడ్డి,ప్రొఫెసర్ ఈసీఈ జేఎన్టీయూ హైదరాబాద్ వారి పర్యవేక్షణలో చేశారన్నారు. ఈ పరిశోధన సిగ్నల్ ప్రాసెసింగ్ అప్లికేషన్స్ భూ ఉపరితలం పైన 20 నుండి 100 కిలోమీటర్ల పరిధిలో వాతావరణం లో జరిగే మార్పులను తెలుసుకొనడానికి ఉపయోగిస్తారు అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు, రమేష్ రెడ్డిని అభినందించారు.



బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయాలని నిరసన

ప్రజాశక్తి-ఎ.కొండూరు : మహిళా మల్లయోధులను లైంగికంగా వేధిస్తున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ తిరువూరు- విజయవాడ జాతీయ రహదారిపై మండల కేంద్రమైన ఎ. కొండూరు హైవే రోడ్డు ప్రక్కన ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి పాల్గొని మాట్లాడుతు గత కొన్ని రోజులు గా మహిళా లెజెండర్లు ఢిల్లీలో ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. దేశానికి పథకాలు అందించిన ఆటగాళ్లకు బీజేపీ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనానని ప్రశ్నించారు. మాకు న్యాయం చేయండి అని ఆందోళన చేస్తున్న ఆటగాళ్లను పోలీసులుతో అరెస్ట్ చేయించడం దుర్మార్గమైన చర్యఅని ఖండించారు. ఆటగాళ్ల ను వేధించిన బీజేపీ ఎంపీ ని వెంటనే అరెస్ట్ చేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు ఎ.ఉమాదేవి,టి.విజయలక్ష్మి, మాధవి, కుమారి, బి. అనిత,భూపతి, సుహాసిని, నిఖిత పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఐద్వా కమిటీ

ఉపాధి పనిని 200 రోజులకు పెంచాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు



ప్రజాశక్తి-విజయవాడ : ఉపాధి హామీ చట్టంలో పని దినాల సంఖ్యను 200 రోజులకు పెంచాలని, పనికోరే వారందరికీ పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని కోరారు. దీంతోపాటు పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని కోరారు. సంఘం యన్టీఆర్ జిల్లా సమావేశం శుక్రవారం విజయవాడలో వి.నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టాన్ని (ఎంజీఎన్ఆర్ ఈజీఏ) నీరు గార్చేందుకు 2023-24 కేంద్ర బడ్జెట్లో భారీ కోత విధించిందన్నారు. ఈ ఏడాది కేటాయింపులు రూ.60 వేల కోట్లు మాత్రమే కాగా, 2023లో సవరించిన అంచనా రూ.89,400 కోట్లుగా ఉందని, ప్రస్తుత బడ్జెట్ అంచనా రూ.73 వేల కోట్లని అన్నారు. దీంతో ఎంజీఎన్ఆర్ఈజీఏ బడ్జెట్లో 20 శాతం కంటే ఎక్కువ మొత్తంగా గత సంవత్సరాల్లోని బకాయిలను చెల్లించడానికే ఖర్చవుతుందన్నారు. వంద రోజుల పని కల్పించేందుకు ఉపాధి హామీ చట్టానికి రూ.2.72 లక్షల కోట్లు అవసరమని పేర్కొన్నారు. అలాగే వేతన జాబితాలను ఎస్సి, ఎస్టి, ఇతరులు అనే క్యాటగిరీలుగా విభజించాలనే పద్ధతులు చెల్లింపుల వ్యవస్థలో కొత్త చిక్కులను సృష్టించాయన్నారు. ఇది ఉపాధి హామీ చట్టం ప్రాథమిక సూత్రానికి విరుద్ధంగా ఉందన్నారు. కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. వేతనాల వాటాను కూడా 60:40 (కేంద్రం: రాష్ట్రం) నిష్పత్తిలో పంచుకోవాలని ఇటీవల గ్రామీణాభివద్ధి మంత్రి సూచించడం ప్రమాదకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులోఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేసే కుట్రలో భాగంగానే ఇది జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సహాయ కార్యదర్శి పానెం ఆనందరావు, రుక్మిణీ, కిషోర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం

ప్రజాశక్తి- గంపలగూడెం: స్థానికంగా ఉన్న శ్రీ షిరిడి సాయి ధ్యాన నిలయమందు శుక్రవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఇటీవల ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో కళ్యాణ మండపాన్ని నూతనంగా నిర్మించారు. గురువారం రాత్రి కల్యాణ మండప ప్రవేశం చేసిన అనంతరం శుక్రవారం ఉదయం మొట్టమొదటిగా స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. అంగరంగ వైభవంగా, వేదమంత్రాలతో, సాంప్రదాయ బద్దంగా జరిగిన ఈ కళ్యాణం పురోహితులు దేవయాన శ్రీధర్ ఆచార్యులు, రామాచార్యులు పూర్తిచేశారు. కార్యక్రమంలో ముగ్గురు దంపతులు పీటలపై కూర్చొని కన్యాదానం చేశారు. అనంతరం మహా అన్నదానం జరిగింది.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం పోలీసులు ఆటో డ్రైవర్ లతో యాక్సిడెంట్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి నందిగామ ఏసిపి జనార్దన్ నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ తెలిసి ఉండాలన్నారు. జగ్గయ్యపేట సిఐ జానకి రామ్, జగ్గయ్యపేట, చిల్లకల్లు ఎస్సైలు రామారావు, దుర్గా ప్రసాద్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

వర్షం బాధిత రైతులను ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : వర్షాలకు దెబ్బతిన్న పంటలను శుక్రవారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో రైతుసంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, మండల కార్యదర్శి కలకోటి శ్రీనివాసరెడ్డి, జి.వి.రంగారెడ్డి, గుంటక చినవెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సత్యనారాయణరెడ్డి, భీమవరపు శివశేషిరెడ్డి బందం పర్యటించింది. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ తడిసి రంగుమారిన ధాన్యం, జొన్న, మొక్కజొన్నలను నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులందరికీ పారదర్శకంగా పంట నష్టాన్ని నమోదు చేసి ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న వై.కేశవరావు, చిన వెంకటరెడ్డి తదితరులు

రైతులు నష్టపోకుండా చూస్తాం

• నున్నలో తడిసిన పంటలను పరిశీలించిన ప్రత్యేకాధికారి గిరిజా శంకర్

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : అకాల వర్షాల వల్ల తీవ్రంగా దెబ్బతిన్న రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని వాణిజ్య పన్నులశాఖ చీఫ్ కమిషనర్, ఎన్టిఆర్ జిల్లా ప్రత్యేకాధికారి ఎం గిరిజా శంకర్ హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యం, జొన్నలను మద్దతు ధరకే కొనుగోలు చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. తడిసిన ఉత్పత్తులను ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నెల పదో తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు వరి కోతలు కోయవద్దని సూచించారు. విజయవాడ రూరల్ మండలం నున్నలో ఎన్‌హెచ్‌ఏఐ బైపాస్ రోడ్డులో వర్షానికి తడిసిన ధాన్యం, జొన్నలను ఎన్టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంపత్‌కుమార్‌తో కలసి ప్రత్యేకాధికారి గిరిజాశంకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షాలకు జొన్న, ధాన్యం పంటలను పూర్తిగా నష్టపోయిన భూక్యా భాషా నాయక్, దర్శి గోపీ, ఢిల్లీ గోపీతో గిరిజాశంకర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వేసిన పంటలును మరికొద్ది రోజులలో అమ్మేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో అకాల వర్షం తనను నిండా ముంచేసిందని కౌలు రైతు భూక్యా భాషా నాయక్ కన్నీటి పర్యంతమయ్యారు. ధాన్యం, జొన్నలు పూర్తిగా తడిసి రంగుమారడంతో, వ్యాపారులు, మిల్లర్లు కూడా కొనుగోలు చేయడంలేదన్నారు. అనంతరం ప్రత్యేకా ధికారి గిరిజా శంకర్ మాట్లాడుతూ, తడిసిన ధాన్యాన్ని ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఏ ఒక్క రైతులు నష్టపోకుండా సివిల్ సప్లయిస్ అధికారులు చర్యలు చేపడతారని తెలిపారు. ఎవరైనా మిల్లర్లు నూక వస్తుందనే సాకుతో ధాన్యం కొనేందుకు అభ్యంతరం చెబితే ఆ మిల్లర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్‌కు సూచించారు. పంట కోత అనంతరం వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతుల పేర్లను నమోదు చేసుకుని వారికి ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పిస్తామన్నారు. విజయవాడ రూరల్ మండలంలో 280 ఎకరాలలో 67 మంది రైతులకు 9,000 వేల క్వింటాళ్ల ధాన్యం నష్టం జరగ్గా, జొన్న175 ఎకరాలలో 62 మందికి రైతులకు 4,200 క్వింటాళ్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. ప్రత్యేకాధికారి వెంట సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ జి వెంకటేశ్వర్లు, పౌరసర ఫరాలశాఖ అధికారి కోమలి పద్మ, వ్యవసాయశాఖ జెడి ఎస్ నాగ మణిమ్మ, అసిస్టెంట్ డైరెక్టర్ బి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సహకార వ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

కెడిసిసిబి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-పమిడిముక్కల

గ్రామీణ ప్రాంతాల్లో సహకార, బ్యాంకింగ్ రంగాల బలోపేతమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు నిరంతరం



శంకుస్థాపన చేస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, కైలే అనిల్‌కుమార్ తదితరులు

కృషిచేస్తున్నామని కష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ చైర్‌పర్సన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. పమిడిముక్కల మండలంలోని మేడూరు శివారు ధూళిపూడి పాలెంలో విజయలక్ష్మి ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయం నూతన భవన నిర్మాణానికి శుక్రవారం పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ రూ.10వేల కోట్ల వ్యాపారాన్ని దాటి అతిపెద్ద మైలు రాయిని దాటి దేశంలోని ఐదో అతిపెద్ద డిసిసిబిగా గుర్తింపు పొందిందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తూ సమిష్టి కృషితో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. గతేడాది రూ.34 కోట్లు ఆదాయం రాగా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.42 కోట్లు నికర లాభాన్ని సాధించిందన్నారు. తాము బాధ్యతలు చేపట్టే నాటికి రూ.7వేల కోట్ల టర్నోవర్ ఉండగా ఈ 20 నెలల కాలంలో రూ.10వేల కోట్లకు తీసుకెళ్లామన్నారు. బ్యాంక్ ద్వారా అందిస్తున్న పారదర్శక సేవలకు ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎన్నో అవార్డులు పొందామన్నారు. ప్రస్తుతం కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మూడు జిల్లాల పరిధిలో పనిచేస్తోందన్నారు. జిల్లాల్లోని 425 సహకార సంఘాలలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.45 కోట్లు కేటాయించామన్నారు. ప్రతి సహకార సంఘానికి సొంత భవనం ఏర్పాటు చేసి మినీ బ్యాంకు మార్చాలన్నదే తమ లక్ష్యమన్నారు. పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి విత్తనం నుంచి విక్రయం వరకూ వ్యవసాయానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి సిఎం వైఎస్ జగన్ ఇప్పటికే అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీచేశారన్నారు. మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించటానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. కృష్ణాజిల్లాలో సహకార బ్యాంకుల ద్వారా రైతులకు అవసరమైన రుణ సదుపాయం అందుతోందన్నారు. విజయలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అరిగే శివరామకృష్ణ బ్యాంకును ప్రగతిపథంలో నడిపిస్తున్నారని తన్నీరు నాగేశ్వరరావు, కైలే అనిల్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడూరు గ్రామ సర్పంచ్ గొరికిపూడి స్వర్ణలత, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, వైసిపి మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైసిపి నాయకులు అజీజ్, పువ్వాడ రవి, రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

గంజాయిని అరికట్టండి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న గంజాయిని తక్షణమే అరికట్టాలనీ, చేతకాకపోతే రాజీనామా చేసి అధికారం



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టిడిపి నాయకులు

నుండి వైదొలగాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వైసిపి పాలకులను డిమాండ్‌చేశారు. స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగానూ, మచిలీపట్నంలోనూ విచ్చలవిడిగా మాదక ద్రవ్యాలు, మందు, గంజాయి లభ్యమవుతోందన్నారు. సిఎం చేతకాని తనం వల్ల రోజురోజుకూ గంజాయి దాడులు పెరిగి పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ఎండి సలీం, పిన్నింటి అయ్యప్ప, కట్టా దుర్గా, కోరసిక శ్రీను, ఈడే దాస్, టిఎన్ఎస్ఎఫ్. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

క్రీడా ప్రాంగణం అభివృద్ధికి కృషి : గౌసాని

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాగణం అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తానని జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని తెలిపారు. క్రీడా ప్రాగణంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని శుక్రవారంనాడు సందర్శించి బాల బాలికలతో మాట్లాడారు. వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ



శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎండి గౌసాని

క్రీడా కారులుగా రాణించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత క్రీడా కారులని ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రీడా ప్రోత్సాహకాలు అందిస్తున్నారన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా స్పోర్ట్స్ కోటాలో ఉన్నత విద్యా సీట్లు , ఉద్యోగాలు సాధించొచ్చునన్నారు. గన్నవరం ప్రాంతంలో ఉత్తమ క్రీడా కారులని తీర్చిదిద్ది జాతికి అందించడానికి కషి చేస్తున్న వ్యాయమ ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు ని ఆయన ప్రశంసించారు. నిరుపేద ప్రతిభా వంతులైన క్రీడా కారులకు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ మోహన్ సహాయ సహకారాలు అందిస్తున్నరని ఆయనకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేసవి శిక్షణ శిబిరాల ఇంచార్జి ధనియాల నాగరాజు వ్యాయమ ఉపాధ్యారాయులు కె టాన్యా గిరి , వల్లూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ కైలే పరామర్శ

ప్రజాశక్తి పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో ఆంధ్రజ్యోతి విలేకరి గొరిపర్తి కృష్ణారావు తల్లి గొరిపర్తి చిట్టెమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల పెదపారుపూడి గ్రామానికి చెందిన గుంజ అజయ్ నాని ప్రమాదవశాత్తు మరణించిన విషయాన్ని తెలుసుకుని ఆ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ గోగం సురేష్, స్టేషన్ ఎస్ఐ పల్లా నాగ కళ్యాణి, వైసిపి పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.



సచివాలయం నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న పేర్ని కిట్టు, మోదుగుమూడి విక్టర్‌ప్రసాద్ తదితరులు

పరిపాలన సులభతరానికే సచివాలయాలు : కిట్టు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

గ్రామాల్లో పరిపాలన సులభతరం చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయం ఏర్పాటు చేశారని పేర్ని కిట్టు పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నం మండలం పెదపట్నం గ్రామంలో రూ.56.80 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనం,రైతు భరోసా కేంద్రాన్ని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు ఆఘమేఘాలపై పూర్తవుతున్నాయన్నారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా గ్రామాల్లో పనులు చేసుకోవాల్సి వచ్చేదని ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవన్నారు. గ్రామాల్లోనే ఒకటి, రెండురోజుల్లో పనులు గ్రామ సచివాలయాల్లోనే పరిష్కారమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడిదేసి అనూష, ముడా ఛైర్మన్ బొర్రా దుర్గ భవాని, డ్వామా పిడి, మండల పరిషత్ స్పెషలాఫీసర్ జివి సూర్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాకూబ్, చిటికెన నాగేశ్వరావు, వైసిపి నాయకులు, సర్పంచులు,కోపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్లు, బ్యాంక్ డైరెక్టర్ బాలయేసు , వైసిపి కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది ,గ్రామస్తులు పాల్గొన్నారు.

తడిసిన పంటలను కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం

అకాల వర్షంతో తడిసిన జొన్న, మొక్క జొన్న, మిర్చి, వరి ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బి బి గూడెం లో తడిసిన పంటలను రైతు సంఘం నాయకులు ఉమామహేశ్వరవు, కాట్రగడ్డ రామచంద్ర జోషి,జిల్లా సభ్యులు గొంది శోభన చలపతిరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరవు మాట్లాడుతూ గన్నవరం మండలంలో నాలుగు వేల ఎకరాల్లో పత్తి పంట వేశారన్నారు.

సంస్కృతంపై శిక్షణ

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక సత్యనారాయణపురంలోని ఉపద్రష్ట సత్రంలో ఆంధ్రప్రదేశ్ సంస్కృతభారతి ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులకు సంస్కతంలో మాట్లాడటం, చదవడం, రాయటంలో శిక్షణ ఇచ్చారు. సంస్కృత భారతి, అఖిలభారత, బాలకేంద్ర ప్రముఖులు ఉపద్రష్ట వెంకటరమణమూర్తి, శ్రీనారాయణం శ్రీనివాసమూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో భారత వికాస్ పరిషత్ ప్రముఖులు ధ్యాన్‌చంద్, రోటరీ క్లబ్ కార్యదర్శి నరేష్, నవోదయ శ్రీనివాస్, విద్యార్థులు, సంస్కృతాభిమానులు పాల్గొన్నారు.

వెలుగు సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలంలో వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో సిబ్బందికి విఒఎ, టి, సిసిలకు లోకాస్ యాప్‌పై



మాట్లాడుతున్న ఎపిఎం డి.శ్రీనివాస్

శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. బుధవారం నుంచి ప్రారంభమైన ఈ శిక్షణా తరగతులు శు క్ర వా ర ం తో ముగిశాయి. ముగింపు సందర్భంగా ఎపిఎం డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. విధుల నిర్వహణలో ట్యాబ్, కంప్యూటర్‌పై అవగాహన ఉంటే మంచిదన్నారు.

రెండు వేల మందికి మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని మందపాకల గ్రామంలోని శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన బాసు సీతారామస్వామి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ ట్రస్ట్ నిర్వాహకులు జనసేన పార్టీ మండల కార్యదర్శి బాసు శివప్రసాద్ ఆధ్వర్యంలో 2000 మంది భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. మజ్జిగ పంపిణీని కృష్ణాజిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి బాసు నాంచారయ్య నాయుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికుల భక్తుల కోసం మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు బాసు శివప్రసాద్ మాట్లాడుతూ శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం కూడా భక్తులకు మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టలంక గ్రామ సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు, పార్టీ నాయకులు కోట రాంబాబు, మేక వీరబాబు, తో పాటు బాసు బాల సూర్యప్రసాద్, బాసు కిరణ్ కుమార్, బాసు మధు శంకర్, గాదె సుబ్రహ్మణ్యం, గాదె శ్రీరామ్,కడవకొల్లు సత్యనారాయణ, కడవకొల్లు శ్రీను (చిన్నయ్య) తోపాటు పలువురు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీచేస్తున్న నిర్వాహకులు

మొదటిపేజీ తరువాయి

మృత్యుకుహరాలు...

కొద్దికాలం తర్వాత షరా మామూలుగానే ఉండిపోతున్నారు.

ముఖ్యంగా విజయవాడ నగరంలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైంది. సరైన పర్యవేక్షణగానీ,నిర్వహణ గానీ లేకుండా పోయింది. చినుకుపడితే చాలు నగరం చిత్తడిగా దర్శనమిస్తోంది. చిన్నపాటి వర్షానికే మోకాళ్ల లోతులో మురుగునీరు రోడ్లపై పారుతోంది. రోడ్లన్నీ తటాకాలుగా దర్శనమిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు బీసెంట్ రోడ్డు, గవర్నర్‌పేట, మ్యూజియంరోడ్డు, సిద్ధార్థ పాలీ క్లీనిక్ రోడ్డు, కృష్ణలంక, వన్‌టౌన్‌లోని చిట్టినగర్, భవానీపురం, ఆర్‌ఆర్‌పేట తదితర ప్రాంతాలు జలమయం కావడమే దీనికి నిదర్శనం. రహదారులు మొత్తం మురుగునీటితో తాండవించాయి. నగర పరిధిలో వందల కిలోమీటర్ల పొడవున డ్రైనేజి వ్యవస్థ దెబ్బతిన్నది.

స్ట్రామ్ వాటర్ డ్రైనేజి వ్యవస్థకు మోక్షం లేనట్లేనా !

నగరంలో ప్రత్యేకంగా వర్షపు నీటి పారుదల (స్ట్రామ్ వాటర్ డ్రైనేజి) వ్యవస్థ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 2016లో రూ.461 కోట్లను మంజూరు చేసింది. దీంతో 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో నగరంలో డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం రూ.460 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.1.04 కోట్లు వెరసి రూ.461.04 కోట్లు ఈ పథకానికి వెచ్చించాల్సి ఉంది. నగరవ్యాప్తంగా 142 కిలోమీటర్ల మేర మేజర్ డ్రైన్లు, 301 కిలోమీటర్ల మేర మైనర్ డ్రైన్లు నిర్మించాల్సి ఉండగా, టిడిపి, వైసిపి ప్రభుత్వాల హయంలో గత ఏడేళ్లలో కేవలం రూ.172 కోట్ల విలువైన పనులు (40 శాతం) మాత్రమే పూర్తయ్యాయి. నగరంలో పనులు జరిగిన చోట్ల కూడా ఆయా డ్రైన్ల పరిధిలో ఇంకా 290 చోట్ల చిన్నపాటి పనులు పెండింగ్‌లో ఉన్నాయి. అంతేగాక మిగిలిన రూ.289 కోట్లను వైసిపి ప్రభుత్వం దారి మళ్లించడంతో డ్రైనేజీల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అప్పటి టిడిపి ప్రభుత్వం స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులను విజయవాడ నగర పాలక సంస్థకు అప్పగించకుండా నేరుగా ఎల్‌అండ్‌టి కంపెనీకి అప్పగించింది. దీంతో ఆ కంపెనీ తన ఇష్టానుసారంగా పనులను నత్తనడకన సాగించింది. అంతేగాక రెండేళ్ల క్రితం చేసిన పనులకు సంబంధించి రూ.45 కోట్ల బిల్లులను వైసిపి ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. ఈ నేపథ్యంలో ఆకంపెనీ ఏడాది క్రితం పనులను మధ్యలోనే నిలిపేసింది. వర్షాకాలంలో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పథకాన్ని తాము చేపట్టి పూర్తి చేసే విధంగా అవకాశం విఎంసికి కల్పించాలని గత నగర పాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఏడాది క్రితమే ప్రభుత్వానికి లేఖ రాశారు. కానీ ఫలితం లేకుండా పోయింది. నగరంలోని అధికారపక్ష ప్రజాప్రతినిధులు కూడా తమకు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో డ్రైనేజి వ్యవస్థ అధ్వానంగా తయారైంది.

సిపిఎం నేతల ఆందోళన

నిమిత్తం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాలుడి మతదేహాన్ని తల్లిదండ్రులు వీరబాబు, నూకరత్నంలకు చూపకుండా మార్చురీలో పెట్టి తాళాలు వేశారు. దీంతో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, పశ్చిమ కార్యదర్శి, కార్పొరేటర్ బోయి సత్యబాబు తదితరులు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి మార్చురీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఈ ఘటన ముమ్మాటికీ నగర పాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే జరిగిందన్నారు. రోజువారి కూలీ పనులు చేసుకుంటే తప్ప పూటగడవని కుటుంబాన్ని ఓదార్చేందుకు అధికారులుగానీ, ప్రజా ప్రతినిధులు గాని ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాడతామన్నారు. కార్పొరేషన్ అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నష్టపరిహారంగా రూ.1.50 లక్షల ఇచ్చేందుకు అంగీకారం

కుటుంబ సభ్యులు, సిపిఎం పోరాట ఫలితంగా మున్సిపల్ కార్పొరేషన్ నుంచి లక్ష రూపాయలు ఇచ్చేందుకు విఎంసి ఇఇ



అంగీకరించారు. అలాగే వైసిపి తూర్పు నియోజకవర్గ ఇచ్చార్జి దేవినేని అవినాష్ వారి ట్రస్ట్ నుంచి రూ.50 వేలు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి మరో రూ.3.50 లక్షలు వెరసి మొత్తం రూ.5 లక్షల నష్టపరిహారం కోసం కషి చేస్తామని హామీ ఇచ్చారు. నిరసన కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.కష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రైనేజీలో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : నగరంలోని గురునానక్‌నగర్లో ప్రమాదవశాత్తూ ఆరేళ్ల బాలుడు ఆడుకుంటూ డ్రైనేజీలో పడి మరణించాడు. శుక్రవారం ఉదయం నాక్ కళ్యాణమండపం వద్ద డ్రైనేజీలో గల్లంతైన ఆరేళ్ల బాలుడు అభిరామ్ సాయంత్రం 5 గంటల సమయంలో శవమై తేలాడు. తల్లిదండ్రులు, స్థానికులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో హుటాహుటిన గాలింపు చర్యలు చేపట్టారు. కార్పొరేషన్, ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసుల సహకారంతో గాలించి బాలుడు పడిన గురునానక్ కాలనీకి 1.5 కిలో మీటర్ల దూరంలో గల భారతీనగర్ వద్ద బాలుడి మృతదేహాన్ని వెలికితీశారు. వెంటనే విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. అల్లారుమద్దుగా పెంచుకున్న కొడుకు మరణించడంతో బాలుడి తల్లిదండ్రులు వీరబాబు, నూకరత్నం కన్నీరుమున్నీరవుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యమే కారణం...

కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బాలుడి ప్రాణాలు పోయాయని స్థానికులు, బాలుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గురునానక్‌నగర్లోని భారీ మురుగు కాల్వను పూర్తిస్థాయిలో మూసి ఉంచడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. గతంలోనూ అనేక ప్రమాదాలు జరిగాయని గుర్తుచేస్తున్నారు. మురుగు కాల్వకు పైకప్పు వేయాలని స్థానికులు అనేకసార్లు మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని, దీని ఫలితాంగానే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వర్షం నీటితో నిండిపోయిన డ్రైనేజీ

నగరంలో రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో పలు డ్రైనేజీలు నిండిపోయాయి. పల్లపు ప్రాంతాల్లోనూ నీరు నిలిచిపోయింది. బాలుడు పడిపోయిన డ్రైనేజీ కూడా వర్షం నీటితో నిండిపోయి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పడిన వెంటనే బాలుడు కొట్టుకుపోయాడు.

సహాయక చర్యల్లో వైసిపి నాయకులు

వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కడియాల బుచ్చిబాబు, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, యువజన విభాగం అధ్యక్షులు కొరివి చైతన్య తదితరులు సంఘటనా స్థలం వద్ద సహాయక చర్యలను పర్యవేక్షించారు. సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

కార్పొరేషన్ నిర్లక్ష్యంతోనే బాలుడి మృతి : ఎంఎల్ఎ గద్దె

కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బాలుడు మృతి చెందాడని, దీనికి కార్పొరేషన్ బాధ్యత వహించాలని తూర్పు శాసన సభ్యులు గద్దె రామమోహన్‌రావు అన్నారు. బాలుడు పడిన డ్రైనేజీని ఆయన పరిశీలించారు. అనంతరం గద్దె మాట్లాడుతూ డ్రైనేజీలపై శాశ్వత మూతలు వేయకపోవడం, యుజిడి పనులు పూర్తిచేయకపోవడడం వల్లనే దారుణం జరిగిందన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలన్నారు.

సిఎంను కలిసిన దుర్గగుడి చైర్మన్



ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి ఆలయ ప్రతిష్ట భక్తుల మనోభావాలు భంగం కలిగించే రీతిలో ఈ ఓ భ్రమరాంబ వ్యవహరిస్తున్నారని ఏసీబీ అధికారులకు పట్టుబడిన దుర్గగుడి సూపరింటెండెంట్ వాసా నగేష్‌ను ప్రోత్సహించిన భ్రమరాంబ పనితీరుపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి శుక్రవారం దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో అతిపెద్ద రెండో దేవాలయం రాజధాని విజయవాడ ప్రాంతంలో ఉన్న దుర్గగుడికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారని, భక్తుల మనోభావాలు ఆగమ శాస్త్ర విరుద్ధంగా వ్యవహరిస్తూ భ్రమరాంబ ప్రభుత్వ ప్రతిష్ట భక్తుల మనోభావాలు అమ్మవారి ఆలయ ఖ్యాతికి బంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నారని చైర్మన్ కర్నాటి రాంబాబు సిఎంకు వివరించారు. ఏసీబీ అధికారులకు పట్టుబడిన నగేష్‌కు, ఈవో భ్రమరాంబ వెనుకేసి రావటం తదితర విషయాలను తెలియజేశారు. దేవాలయంలో అవినీతి ఆరోపణలు వచ్చిన ఉద్యోగులపై నగేష్ చేత విచారణ చేసే విధంగా భ్రమరాంబ ఆదేశాలు జారీ చేసిన తీరు స్వయంగా వివరించి రాంబాబు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పాలకమండలి, చైర్మన్‌గా తాను నాసా నగేష్ అవినీతిపై ఈవో భ్రమరాంబకు ముందస్తుగా తెలిపినా పట్టించుకోలేదని తెలిపారు. ఆలయ టెండర్లు విషయంలో అవినీతి సూత్రధారి భ్రమరాంబ అని తెలిపారు. అమ్మవారి ఆలయ ప్రతిష్ట, ఆగమ శాస్త్ర విరుద్ధంగా భ్రమరాంబ వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. దుర్గగుడి ఈవో భ్రమరాంబపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో విచారణ చేపట్టి అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం.

రోడ్డుప్రమాదంలో సాయిప్రకాష్ దుర్మరణం

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక ఎంబివికె మెస్ ఇన్‌చార్జీ బాధ్యతలు చూస్తున్న కోరట్ల శ్రీనివాసరావు కుమారుడు సాయి ప్రకాష్ (27)



రామవరప్పాడు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బిఆర్‌టిఎస్ రోడ్డులోని బ్లూ డాట్ కొరియర్ సర్వీసులో బ్రాంచ్ ఇన్‌చార్జీగా పని చేస్తున్న సాయిప్రకాష్ తన విధుల్లో భాగంగా రామరప్పాడు నుంచి విజయవాడ వైపు ఉదయం ఎనిమిది గంటల సమయంలో బైక్‌పై వస్తుండగా ఆటో తగిలి కిందపడ్డాడు. వెనుక వస్తున్న లారీ అతని పైనుంచి వెళ్లడంతో సాయిప్రకాష్ అక్కడిక్కడే మృతిచెందాడు. సాయిప్రకాష్‌కు గత ఆగస్టులోనే వివాహమైంది. భార్య గర్భవతి. సాయి ప్రకాష్ కృష్ణలంక 22వ డివిజన్‌లో డివైఎఫ్ఐలో చురుకైన కార్యకర్తగా పనిచేశారు. ప్రస్తుతం పార్టీ అభిమానిగా ఉన్నారు. సాయిప్రకాష్ మృతదేహాన్ని ఎంబి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్, సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు, ఎంబివికె ట్రస్ట్ కార్యదర్శి వై.వెంకటేశ్వరరావు, మేనేజ్మెంట్ కమిటీ కార్యదర్శి పి.మురళీకృష్ణ, ఇన్‌చార్జి బిఆర్ తులసీరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, రాష్ట్ర నాయకులు కె స్వరూపరాణి, జె.జయరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, ఎంబివికె కమిటీ సభ్యులు యువి రామరాజు, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు పి కృష్ణ, కె దుర్గారావు, బి చిన్నారావు, వి గురుమూర్తి, వరప్రసాద్, సిఐటియు తూర్పు సిటి కమిటీ కార్యదర్శి ఎన్ కోటిబాబు, పిన్నమనేని విజయ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.



కారల్ మార్క్స్ జయంతి

ప్రజాశక్తి-విజయవాడ: కారల్‌మార్క్స్ 205వ జయంతి మధురానగర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. కారల్‌మార్క్స్ చిత్రపటానికి నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రపంచానికి మార్క్స్ అందించిన సిద్ధాంతం ఔన్నత్యం, నేడు సంక్షోభంలో ఉన్న పెట్టుబడీ దారి విధానం, వాటి నివారణకు మార్క్సిజమే మార్గం అని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రాము పాల్గొన్నారు. అలాగే సిపిఎం నాయకులు కొండు బోయిన వెంకటరమణ మూడో వర్ధంతి మధుర నగర్ 29వ డివిజన్లో శుక్రవారం జరిగింది. ముందుగా వెంకటరమణ చిత్రపటానికి కుమారుడు కొండు బోయిన సుబ్రహ్మణ్యం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పార్టీ నాయకులు వై కష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి కృష్ణమూర్తి, ఇతర నాయకులు మాట్లాడారు.

వీడని ముసురు..రైతుల్లో గుబులు

పసుపు రైతులకు అపారనష్టం : మొక్కజొన్న, ధాన్యం రైతుల దైన్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు

గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో వివిధ పంటలు సాగుచేసిన రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే పసుపు, మొక్కజొన్న, జొన్న, మిర్చి తదితర పంటలు సాగుచేసిన రైతులకు అపారనష్టం వాటిల్లింది. భూమిలోనుండి తీసిన పసుపు



కౌలు రైతు పరమేశ్వరరావు సాగుచేసిన పసుపు

కొమ్ములు ఉడికించి ఎండబెట్టిన తరుణంలో కురుస్తున్న వర్షాలకు నీటిలో మునిగి బూజు పట్టిపోవడమే కాక పసుపురంగు మారిపోతోంది. గత మూడురోజులుగా ప్రతిరోజూ ఎండా వాన వస్తున్న నేపథ్యంలో ఎండకు ఎండబెట్టడం తిరిగి వానకు తడిసి మట్టిపాలవడం జరుగుతోంది. పొలం కౌలుకు తీసుకుని పసుపు పంట సాగుచేసిన రైతులు వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితులు నెలకొన్నాయి. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి పడించిన పంట వర్షాలకు తడిసి రంగు మారిపోతుంటే కొనేవారు ఉండరని ఆందోళన చెందుతున్నారు. పెదఓగిరాలలో రెండున్నర ఎకరాలు కౌలుకు తీసుకుని అప్పులు చేసి రెండు లక్షల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టి సాగుచేసిన పసుపు పంట చేతికొచ్చిన తరుణంలో వర్షం నిండా ముంచిందని కౌలు రైతు పరమేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యమంటున్నాడు. కురుస్తున్న వర్షాలతో ఉయ్యూరు మండలంలోని చిన ఓగిరాల, గండిగుంట, పెదఓగిరాల గ్రామాల పరిధిలో మొక్కజొన్న పండించిన రైతులు యంత్రాలతో మొక్కజొన్న గింజలు ఒలిపించి ఆరబెట్టారు. ఈ తరుణం లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తడిసి పోకుండా గింజలు పోగుచేసి వాటి పై పరదాలు కప్పి కాపాడుకునే ప్రయత్నాలు చేశారు. రైతు వెనిగళ్ల కుటుంబరావు, పెద ఓగిరాలకు చెందిన రైతు అంజిరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు నిండా ముంచాయని ఆవేదన వ్యక్తంచేశారు. పసుపు, మొక్క జొన్న పంటలకు వర్షాలు తీవ్ర నష్టం కల్గించాయన్నారు. పంటలు పనికి రాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు దొరకు వెంటనే కొనుగోలు చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, జిల్లా అధ్యక్షులు కోసూరి శివనాగేంద్రం రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలకు కృష్ణాజిల్లాలోని ఉయ్యూరు ,పెనమలూరు, కంకిపాడు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, గన్నవరం, కోడూరు తదితర మండలాల్లో మొక్కజొన్న, జొన్న,పసుపు, వరి పంటలు నీటి మునిగి, నేలకొరిగి ఆయా ప్రాంతాల్లో భారీగ దెబ్బతిన్నాయని ఎపి రైతుసంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. వాణిజ్య పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందనీ, బాధిత రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు.



ఎస్‌పి జాషువాను మర్యాద పూర్వకంగా కలిసిన డిఎస్‌పి శ్రీకాంత్

ఎస్‌పిని కలిసిన గుడివాడ డిఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్, గుడివాడ

జిల్లా ఎస్పీ పి.జాషువాను గుడివాడ డిఎస్పీ పి. శ్రీకాంత్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. డిఎస్పీల సాధారణ బదిలీల్లో భాగంగా చీరాల నుండి బదిలీపై వచ్చిన 1991 బ్యాచ్‌కు చెందిన డిఎస్పీ శ్రీకాంత్ శుక్రవారం గుడివాడ డిఎస్పీగా బాధ్యతలను స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీను కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం చేయాలని సూచించారు. గంజాయి, జూదము తదితర సంఘ వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టాలని దిశ నిర్దేశం చేశారు.

7 నుంచి జాతీయ స్థాయి నాటిక పోటీలు

ప్రజాశక్తి-గుడివాడ

కృష్ణా ఆర్ట్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7, 8, 9 తేదీల్లో స్థానిక ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలోని కృష్ణ ఆర్ట్స్ కళావేదికపై నిర్వహించనున్న జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు, సరిగమ సంగీత పరిషత్ రాష్ట్రస్థాయి పాటల పోటీలలను విజయం వంతం చేయాలని అసోసియేషన్ అధ్యక్షుడు పి.వి సత్యనారాయణ, సమన్వయకర్త ఆర్‌విఎల్ నరసింహారావులు కోరారు. శనివారం స్థానిక ఎస్‌పిఎస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కళాకారులకు పుట్టినిల్లు అయిన గుడివాడ గడ్డపై పోటిలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నాటక రంగం కనుమరుగవుతున్న నేటి ఆధునిక యుగంలో, నేటి తరానికి తెలియజేయడం కోసం, కళాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలను ప్రొతహించాలన్నారు. ఈ కార్యక్రమంలో దూపం చంద్రశేఖర్, సుఖమంచి మల్లిక్, మీరా హుస్సేన్, ఇంటి ఆరవింద్, లోయ రాధకృష్ణ, ఎఎస్‌విఎన్ ప్రసాద్, పరసా శ్రీను, కె.కె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై సానుకూలంగా స్పందించాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం శుక్రవారం స్థానిక ఓగిస్ పేటలోని డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మాదిగ రిజ్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్), మహాజన సోషలిస్టు పార్టీ (ఎమెస్పీ) నాయకులు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆదివారం బహుజన సమాజ్ వాది పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి హైదరాబాద్ వస్తున్నారన్నారు. బీఎస్పీ సామాజిక న్యాయ విధానంతో నడుస్తుందని చెప్తున్న మాయావతి ఎస్సీ వర్గీకరణ పట్ల సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. దీనిని రెండు తెలుగు రాష్ట్రాలలోని మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజల కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి కష్ణజిల్లా కన్వీనర్ కొల్లూరి బసవ, బిడేలి, కుమార్ మట్ట, జైప్రకాష్, జునపూడి గణేష్, చిలుమురి కిషోర్, పొనుగుమాటి మోషే మాల, కారుమూరి విజయ కుమార్, మాదిగ, చట్రగడ్డ మనోజ్ కుమార్, గాజులేటి ఆనంద్, జునపూడి ఫృద్వీ, కొముకూరి మహేంద్ర, పెటేటి సాయి, మట్ట ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే : కమిషనర్

గుడివాడ : విద్యార్థులు చదువుపై శ్రద్ధతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకుని స్టేడియం అధ్వర్యంలో నడుస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ కోరారు. శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం ఆవరణలో స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన 24వ వేసవి శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాలేటి చంటీ, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, లంకదాసరి ప్రసాదరావు, బి.తిరుపతయ్య, నెరుసు శేషగిరిరావు పాల్గొన్నారు.

బుద్ధుని జయంతి వేడుకలు

గుడివాడ : స్థానిక బౌద్ధారామం వద్ద గోగులమూడి వెంకటశివరామకృష్ణ(బాబి), దళిత సంఘల నాయకులు పొంగులేటి జయరాజు, వాసే మురళీల అధ్వర్యంలో శుక్రవారం బుద్ధుని 2567వ జయంతిని ఘనంగా నిర్వహించారు. దళిత బహుజన ఫ్రంట్ ఎపి ప్రొఫెషనల్ ఫోరం అధ్వర్యంలో బుద్ధుని జ్ఞాన సందర్శన - సంభాషణ యాత్రలో భాగం బౌద్ధ చైత్యమూ వద్ద బుద్ధుని విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు మేళం భాగ్యారావు, సభ్యులు మట్టా ఝాన్సీ, మత్తె నాగరాజు, శోభన్, జయరాజు, బొడ్డు విల్సన్(చంటి) పాల్గొన్నారు.

తెలుగు యువత ఆధ్వర్యంలో 'యువతా మేలుకో'

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడలోని యువతను మద్యం, డగ్స్‌కు బానిసలను చేసి గడ్డం గ్యాంగ్‌గా తయారు చేస్తున్న మాజీ మంత్రి కొడాలి నానికి బుద్ధిచెప్పేందుకు తనకు మరో అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు కోరారు. రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో తెలుగు యువత, టిఎన్‌ఎస్‌ఎఫ్ విభాగాలతో కలిసి 'యువతా మేలుకో' పేరుతో శుక్రవారం పట్టణంలో ర్యాలీ జరిగింది. తెలుగు యువత, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు పట్టణంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక నెహ్రూచౌక్‌లో రావి వెంకటేశ్వరరావు మాట్లాడారు. 2014, 19 మధ్యకాలంలో ఎన్నో వందల కంపెనీలు తీసుకొచ్చి లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించిన ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పట్టణ, రూరల్ అధ్యక్షులు



గుడివాడలో

దింట్యాల రాంబాబు, వాసే మురళి,తెలుగు యువత అధ్యక్షులు గోవాడ శివ, నియోజకవర్గ టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు సయ్యద్ జబీన్, గుడ్లవల్లేరు మండల తెలుగు యువత అధ్యక్షులు అట్లూరి స్వరూప్, టిఎన్‌ఎస్‌ఎఫ్ గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు లీలాకాంత్, నాయకులు షేక్ జానీషరీఫ్, కంచర్ల సుధాకర్, అసలేటి నిర్మల, గొర్ల శ్రీలక్ష్మి, మాదల సునీత, రోజా, దాసు శ్యాంప్రసాద్, నున్న పథ్వీతేజ, లోయ విజయ్, సూరపనేని వంశీ, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు



అవనిగడ్డలో

మద్యం వద్దు ఉద్యోగాలే ముద్దు : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

మద్యం వద్దు, ఉద్యోగాలే ముద్దు, జాబు కావాలంటే బాబు రావాలి, యువత గెలవాలంటే తెలుగుదేశం రావాలంటూ టిడిపి ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన ప్రదర్శన శుక్రవారం చేపట్టారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి అవనిగడ్డ ప్రధాన సెంటర్లో గల గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాల వద్దకు వైసిపి ప్రభుత్వ తీరును నిరశిస్తూ నిరసన ప్రదర్శన చేశారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్న సమయంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రానికి అనేక కంపెనీలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, మాచవరపు ఆదినారాయణ, మండే రాఘవ, మార్ల శివ, మాంచాల మహేంద్ర కుమార్, గుంటూరు వినయ్, యలవర్తి ఆది, బర్మా శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ్, దాసినేని శ్రీనివాసరావు, విశ్వనాధుని మురళి, సాంబయ్య, మెగావత్ గోపి, కూరాకుల ప్రసాద్, షేక్ బాబావాలి, అడపా శ్రీనివాసరావు, చెన్ను బాబురావు, షేక్ ఖలీల్, కైతేపల్లి అనిల్, యలవర్తి చిన్న, రేపల్లె కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లంకమ్మ నెల సంబరం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలోని శ్రీలంకమ్మ అమ్మవారి నెల సంబరం జాతర శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఆలయానికి యాత్రికులు పోటెత్తారు. పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఘటం బిందెలు ఎత్తుకొని



తరలివచ్చిన యాత్రికులు

డబ్బులు మేళతాళాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు, కార్యనిర్వణ అధికారి పి.సీతారామయ్య ప్రత్యేక పూజలు చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ సిబ్బంది ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. యాత్రికులతో ఆలయం కిటకిటలాడింది. జాతరను పురస్కరించుకొని పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అవనిగడ్డ సీఐ జి శ్రీనివాస్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మురళీధర్, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ జి రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుచేశారు.

8న గణపతి దేవాలయం వార్షికోత్సవం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరులోని గొల్లపాలెం రోడ్డు గాంధీ సెంటర్‌లోని శ్రీ సిద్ధి బుద్ధి ప్రసన్న గణపతి దేవాలయం 5వ వార్షికోత్సవం సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందనిఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ గణపతి స్వామి వారికి నవవిధ అభిషేకాలు జరుగుతాయనీ, అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశామని వివరించారు.



వేడుకలకు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్న దృశ్యం

తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ఇటీవల జిల్లాలో కురిసిన ఆకాల వర్షాలకు దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి రైతులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, దెబ్బతిన్న జొన్నలను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్‌కు ప్రతిపాదనలు సమర్పించనున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు జిల్లా ప్రత్యేక అధికారి, స్టేట్ ట్యాక్స్ ఛీఫ్ కమిషనర్ యం. గిరిజా శంకర్‌కు వివరించారు. జిల్లాలో దెబ్బతిన్న ధాన్యం కొనుగోలుపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాయలంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామం వద్ద ఇటీవల కురిసిన వర్షానికి తడిసి దెబ్బతిన్న ధాన్యం కొనుగోలుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రబీ పంటలో సుమారు 64,771 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. వరి కోతలు ప్రారంభమైన తరుణంలో రూరల్ మండలంలోని నున్న, పాతపాడు, కండ్రిక, గూడవల్లి గ్రామాలలో రైతులు వరి పంట కోసి ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తరలించే తరుణంలో సుమారు తొమ్మిది వేల క్వింటాళ్ల ధాన్యం అకాల వర్షాలకు తడిసి దెబ్బ తినడం జరిగిందని వివరించారు. జిల్లాలో సుమారు 400 మెట్రిక్ టన్నుల జొన్నలు ఆరబెట్టే సమయంలో వర్షానికి తడిసి దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. పౌర సరఫరాలు రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి దెబ్బతిన్న ధాన్యం కొనుగోలు చేసేలా జాయింట్ కలెక్టర్ చర్యలు తీసుకున్నారన్నారు. వ్యవసాయ అధికారులు పంట దెబ్బతిన్న ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాలను అంచనా



వేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు కేవలం నాలుగు మండలాలలో మాత్రమే సాధారణ వర్షాపాతం కంటే ఎక్కువ వర్షాపాతం నమోదు కావడం జరిగిందన్నారు. ఇప్పటివరకు వర్షాభావం వల్ల ఎక్కడా పంటలు ముంపునకు గురి కాలేదని కేవలం ఆరబెట్టే సమయంలో వర్షానికి గురై ధాన్యం, జొన్నలు దెబ్బతిన్నాయని కలెక్టర్ వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ జయప్రద, డిఎస్‌వో కోమలి పద్మ, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎస్ నాగమణమ్మ పాల్గొన్నారు.

51వ డివిజన్లో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్లో సుమారు రూ.16 లక్షలతో అభివృద్ధి పనులకు



డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ శ్రీకారం చుట్టారు. కుమ్మరి వీధి ఐదవ సందు సిసి రోడ్డు నిర్మాణం మరియు గణపతిరావు రోడ్ కాలువలపై కల్వర్టు ఎత్తు పెంచే పనులకు కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మాట్లాడుతూ మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పశ్చిమ నియోజకవర్గం అభివద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గతంలో ఎన్నడూ లేనంత అభివద్ధి చేస్తున్నారని, అలాగే మేయర్ రాయన భాగ్యలక్ష్మి అభివద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా చొరవ చూపుతున్నారని తెలిపారు.

సమస్యలపై స్పందనలో ఫిర్యాదు : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: మేయర్ భాగ్యలక్ష్మి డివిజన్‌లో ప్రజా సమస్యలపై తాము స్పందనలో ఫిర్యాదు చేస్తామని జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ అన్నారు. శుక్రవారం ఇంటింటికి రాబోయే



మన జనసేన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 46వ డివిజన్ చిట్టినగర్ కలరా హాస్పిటల్ వద్ద నుంచి కొండ ప్రాంతంలో మహేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డివిజన్లో సమస్యల గురించి మీ మీద మీకే స్పందనలో ఫిర్యాదు అందజేస్తామని మేయర్‌ను ఉద్దేశించి అన్నారు. ముఖ్యంగా మేయర్ డివిజన్లో రోడ్లు, మెట్ల మార్గాలు, రిటైనింగ్ వాల్సు నిర్మాణం ఎలాగూ చేయడం లేదని, కనీసం పెద్ద మస్తాన్ వీధిలోని నేల బోరు, కరెంటు స్తంభాన్ని అయిన బాగుచేయాలని మేయర్‌ను డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షురాలు షర్మిల అమీర్ భాష మాట్లాడుతూ డివిజన్లో ఉన్న మేయర్ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి మోసపోయామని డివిజన్ ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శిరం శీను బాబు, బాదర్ల శివ, బుద్ధన ప్రసాద్, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, మోహనరావు కరీముల్లా, బెవర లోకేష్, వడ్డాది రాజేష్ , డివిజన్ అధ్యక్షులు మల్లెపు విజయలక్ష్మి, ఏలూరు సాయి శరత్, సిగానంశెట్టి రాము పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు ఇవ్వాలని నిరసన

ప్రజాశక్తి-వన్‌టౌన్: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు ఉన్నప్పుడు పేద వారి కోసం నిర్మించిన టిడ్కో గృహాలను వైసిపి ప్రభుత్వం నేటికీ కేటాయించకపోవటంతో పశ్చిమ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ 52వ డివిజన కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) వినూత్న నిరసన



చేపట్టారు. కార్పొరేటర్ చంటి తన ద్విచక్ర వాహనానికి "పేదలకు టిడ్కో ఇళ్ళు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని" కోరుతూ వాహనానికి ప్లకార్డులు కట్టుకుని తిరుగుతూ వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పేదల ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర వ్యాపితంగా నిర్మించిన టిడ్కో ఇళ్ళను వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా సంబంధిత అర్హులకు టిడ్కో ఇళ్ళను కేటాయించలేదన్నారు. అప్పులు చేసి, వడ్డీలు కడుతూ నేటికి ఇళ్ళు రాక అనేకమంది పేద, మధ్య తరగతి ప్రజలు అనేక అవస్థలు పడుతూ, మరో పక్క ఇంటి అద్దె కట్టలేక, వడ్డీలు కట్టలేక నానా ఇక్కట్లు పడుతుంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు.

కైనెటిక్ స్కూటర్ల షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం

భవానీపురంలోని బ్యాంక్ సెంటర్‌లో కైనెటిక్ ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూమ్‌ను శుక్రవారం ప్రారంభించారు. విజయ దుర్గ మోటార్స్ పేరుతో షోరూమ్ అధినేత సిహెచ్ రాంబాబు ఈ బ్రాంచ్ షోరూమ్‌ను ఏర్పాటు చేశారు. మొదటి వాహనం సొంతం చేసుకున్న ఈలప్రోలు గ్రామానికి చెందిన వినియోగదారుడు బోయినపల్లి సాంబశివరావుకు వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షోరూం అధినేత రాంబాబు మాట్లాడుతూ పెరుగుతున్న పెట్రోల్ ధరలు,కాలుష్యం వీటన్నిటికీ సరైన పరిష్కారం కైనెటిక్ ఎలక్ట్రిక్ స్కూటర్లు అని అన్నారు. అందరికీ అందుబాటు ధరల్లో, జింగ్, ఫ్లెక్స్, జూమ్ స్కూటర్లు మూడు రకాల మోడల్స్‌లో, ఆకర్షణీయ రంగుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు



లభిస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ కూడా లభిస్తుందని, ఆకర్షణీయమైన ఫైనాన్స్ సౌకర్యం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భవానీపురం బ్రాంచ్ మేనేజర్ పిళ్లా ప్రసాద్, హెడ్ ఆఫీస్ మేనేజర్ ఎ.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

40వ డివిజన్లో మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్

టీడీపీ సీనియర్ నాయకులుకేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, తెలుగుదేశం నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్ మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్‌ను 135వ రోజు శుక్రవారం 40వ డివిజన్ బ్యాంక్ సెంటర్ నందు రాష్ట్ర రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ప్రారంభించారు. పలువురు పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పత్తి నాగేశ్వరావు, నాగోతి రామారావు, ఈగల సాంబ, శివాజీ, గునపర్తి జగదీష్ ,పల్లి కిరణ్,సత్యనారాయణ, దంగేటి శివరాం , గుండు సుధా , లంకలపల్లి వాసు, బొమ్మిడి రాము,తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లోకి మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: మురుగప్ప గ్రూప్‌కు చెందిన మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో విజయవాడ నగరంలో ప్రారంభించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.కె.పాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ టెస్టు రైడ్లకు అందుబాటులో ఉందన్నారు. మరే ఇతర ఆటో కంటే ఆకర్షణీయమైన, విభిన్నమైన ఇజైన్‌లో, పరిశ్రమలో అత్యధిక సర్టిఫైడ్ పరిధి కలిగిఉందన్నారు. 197 కిలోలమీటర్లు ఒకే ఛార్జ్‌తో అందిస్తుందన్నారు. శక్తివంతమైన మోటారుతో, సూపర్ ఆటో ఇప్పటికే పరిశ్రమలో అందరినీ ఆకట్టుకుంటుందని తెలిపారు. వినియోగదారులు నగరంలోని శ్రీ వెంకట సాయి ఆటోమొబైల్స్‌ను సంప్రదించి టెస్టు రైడ్ చేసుకుని బుక్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.

అగ్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రముఖ ఆగ్రోకెమికల్స్ కంపెనీ బెస్ట్ ఆగ్రోలైఫ్ అగ్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు సంస్థ బిజినెస్ హెడ్ డాక్టర్ విజయ్‌సాయిరామ్‌కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలియచేశారు. ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చరల్ యూనివర్శిటీతో కలసి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను డిజైన్ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సౌకర్యంతో పాటు అగ్రి ఇంటర్న్‌ల ద్వారా నైపుణ్యాలను, విజ్ఞానాన్ని పెంపొందించు కునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.

వైభవంగా దుర్గమ్మ గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం గిరిప్రదక్షిణ అత్యంత వైభవోపేతంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చరణలు,



మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లుకు ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొని గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, బచ్చు మాధవీ కష్ణ, చింకా శ్రీనివాసరావు, చింతా సింహాచలం, ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ మరియు వైదిక సిబ్బంది, వేద పండితులు, కార్యనిర్వాహక ఇంజినీర్ కె.వి.ఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రేపు నవ్వుల దినోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రతి ఏటా మేనెల మొదటి ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా నవ్వుల దినోత్సవం జరుపుకుంటారని ఈనెల 7వ తేదీన ఉదయం 6 గంటలకు నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో నవ్వుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు లాఫింగ్ క్లబ్స్ వ్యవస్థాపకులు తొండెపు హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక ప్రపంచంలో తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్న ప్రజానీకానికి నవ్వడం అనేది ఒక దివ్యఔషదమన్నారు. దీని ద్వారా వారు ఉల్లాసాన్ని పొందగలుగుతారన్నారు. ప్రతిరోజూ 10 నుండి 15 నిముషాలు పాటు నవ్వడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని, లాఫింగ్, బ్రీతింగ్ వ్యాయామాలు ఊపిరితిత్తులను మెరుగుగా పనిచేయడంతో పాటు ఇన్‌ఫెక్షన్స్ రాకుండా ఉంటాయన్నారు. ఆలోచనా విధానం పాజిటివ్‌గా ఉంటుందని తెలిపారు. నగర వాసులు ఈనవ్వుల దినోత్సవంలో పాల్గొని నవ్వడం ద్వారా తమ ఆరోగ్యాలను మెరుగుపరచుకోవాలని కోరారు.

ఎంజి మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ

ఎం.జి. మోటార్స్ ఆధ్వర్యంలో స్మార్ట్ ఎలక్ట్రిక్ వాహనాలను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.జి.కామెట్ ఈవి స్మార్ట్ ఎలక్ట్రిక్ వాహనం అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దినట్లు తెలిపారు. స్టైల్, టెక్నాలజీ, స్థిరత్వం, అసమానమైన భద్రతా ఫీచర్లతో చక్కని డ్రైవింగ్‌ను అందిస్తుందన్నారు. మూడు వేరియంట్లలో లభ్యమవుతుందని తెలిపారు. పేస్ వేరియంట్ కోసం రూ.7.98 లక్షల నుండి ప్రారంభమవుతుందన్నారు. ప్లే, ప్లష్ వేరియంట్లు వరుసగా రూ.9.28 లక్షల నుండి రూ.9.98 లక్షల వద్ద వరకు ఎక్స్‌షోరూమ్ ధర వద్ద లభ్యమవుతాయని తెలిపారు. ఆఫర్ మొదటి ఐదు వేల బుకింగ్స్‌కు మాత్రమే ఉంటుందని తెలిపారు. పట్టణ ప్రయాణికులు ట్రాఫిక్‌లో కూడా సౌకర్యవంతంగా త్వరితంగా ప్రయాణించడానికి సురక్షితంగా ఉంటుందన్నారు.